
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 23 ఆగస్టు 2025 పేజీలు : 10






2 లో..

దుర్గమ్మ గుడిలో ప్రత్యేక పూజలు
చేసిన ఎమ్మెల్యే వేముల దంపతులు



## ధనార్జనే ధ్యేయంగా
# మిడ్ 'వేస్ట్ గ్రానైట్' యాజమాన్యం తీరు.

2 లో..

క్వారీలో పేలుళ్లు..
ఇంటి గోడలకు పగుళ్లు.
మామూళ్ల మత్తులో అధికారులు..
పోలీస్ సహారా లో ప్రజలు లేకుండానే
నడిచిన ప్రజాభిప్రాయ సేకరణ ..
ప్రజాభిప్రాయ సేకరణకు కలెక్టర్ రావాలి
గ్రామస్తుల డిమాండ్.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన
# జిల్లా ఎస్పీ

ఎల్లప్పుడూ
ప్రజలకు అందుబాటులో ఉంటూ
సమర్ధవంతమైన సేవలు అందించాలి
సిబ్బందికి కేటాయించిన కిట్ల పరిశీలన
పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ
షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలి
స్టేషన్ పరిధిలో
సీసీటీవీల ఏర్పాటుపై
దృష్టి సారించాలి
జిల్లా ఎస్పీ శరత్
చంద్ర పవార్




నల్లగొండ పట్టణ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు, పోలీస్ స్టేషన్ పరిధిలోని భౌగోళిక పరిసరాలు, స్థితిగతుల వివరాలు గురించి సిఐ రాజశేఖర్ రెడ్డిని అడిగి తెలుసుకుని, రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి, సిబ్బందికి కేటాయించిన కిట్లను తనిఖీ చేయడం జరిగింది.

7 లో..

11 లో..

పేదలకు మెరుగైన
వైద్య సేవలు
అందించడమే
ప్రభుత్వ లక్ష్యం

## సంవత్సరాల నిరీక్షణ ఫలించిన వేళ...
# గ్రామాల్లో ఆనందకేళ..!

వై టి పి ఎస్ లో
ఉద్యోగ నియామక
పత్రాలు అందుకున్న
355మంది
నిర్వాసితులు
గ్రామాల్లో వెల్లి
విరిసిన
ఆనందోత్సాహాలు

7 లో..







## పోరాటాలతోనే
# రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టు సాధ్యం

9 లో..

ఎత్తిపోతల ప్రాజెక్ట్ మంజూరు
చేసే వరకు ప్రజలంతా పోరాడాలి
సాగునీటి కోసం జీవన్మరణ పోరాటాలు చేయాలి
నదులలో నీళ్లు ఉన్నా పాలకులకు చిత్తశుద్ధి కరువు
రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు
సారంపల్లి మల్లారెడ్డి విమర్శ

# ధనార్జనే ధ్యేయంగా మిడ్ 'వేస్ట్ గ్రానైట్' యాజమాన్యం తీరు

## క్వారీలో పేలుళ్లు.. ఇంటి గోడలకు పగుళ్లు.

## మామూళ్ల మత్తులో అధికారులు..

## పోలీస్ సహారా లో ప్రజలు లేకుండానే నడిచిన ప్రజాభిప్రాయ సేకరణ ..

## ప్రజాభిప్రాయ సేకరణకు కలెక్టర్ రావాలి గ్రామస్తుల డిమాండ్.

కోదాడ రూరల్ ఆగస్టు 22 (ప్రజా జ్యోతి )

మండల పరిధిలోని నల్లబండగూడెం మంగలి తండా సమీపంలో మిడ్ వెస్ట్ గ్రానైట్ ను ఏర్పాటు చేయగా వారు అనుసరిస్తున్న విధానాలతో ఆయా గ్రామాలకు చెందిన వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. క్వారీలో పేలుళ్ల ధాటికి వచ్చే శబ్దాలు స్థానికులకు ఆటంకంగా మారడం పాటు, రాత్రివేళల్లో నిద్రకు అవరోధంగా మారుతున్నాయి. క్వారీ నుండి వెలువడే ధూళి చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించి, ప్రజల ఆరోగ్యంపై, పంటలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నట్లు స్థానికుల ద్వారా తెలుస్తుంది. భూమి కంపించడం వల్ల ఇళ్లు, గోడలకు బీటలు, పగుళ్లు వస్తున్నాయనీ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. క్వారీలలో ఉపయోగించే రసాయనాలు నీటిలో కలిసి కలుషితం కావడం వలన తాగునీటికి ఇబ్బ ంది ఏర్పడుతుంది అని వాపోతున్నారు . హైదరాబాద్ బి విజయవాడ జాతీయ రహదారికి ఆనుకుని క్వారీ ఉండడంతో..క్వారీలకు సంబంధించిన వాహనాల రాకపోకల వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు మెరుగ్గానే ఉన్నాయి. ధూళి, కాలుష్యం కారణంగా ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, చర్మ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

### గత ఏడాది జాతీయ రహదారి కోతకు కారణం గ్రానైట్ వేస్టేజీనే..

క్వారీలో వేస్టేజ్ రాళ్లను దంపు చేయడం వలన క్వారీ వెనక వైపున పెద్ద గుట్టగా ఏర్పడి. పాలేరు వాగు నుండి వచ్చే వరద నీరు వెడల్పుగా ప్రవహించేందుకు వీలు లేకుండా పోయిందని స్థానికుల ద్వారా తెలుస్తుంది. అయితే దీని కారణంగానే గత ఏడాది సెప్టెంబర్ లో కురిసిన భారీ వర్షాలకు నీరు ప్రవహించేందుకు వీలు లేకపోవడంతో ఆంధ్ర, తెలంగాణ సరిహద్దు ప్రాంతం వద్ద జాతీయ రహదారి కోతకు గురి అయిందనేది ఈ ప్రాంత వాసులు చెప్పిన మాట. ఆ సమయంలో వందల ఎకరాలలో పంట నష్టం జరిగిన విషయం అందరికి తెలిసిందే. గతంలో రైతులు, స్థానికులు క్వారీ నిర్వాహకులను ఇలా ఎందుకు డంప్ చేస్తారని ప్రశ్నిస్తే మా భూమిలోనే చేసుకున్నామని సమాధానం చెప్పినట్లు తెలుస్తుంది. ఈ ఏడాది ఆ డంప్ మరింత పెరిగింది తప్ప తొలగించలేదు. మరల భారీ వర్షాలు కురిస్తే మళ్లీ తీవ్ర వరదలతో జాతీయ రహదారి మళ్లీ భారీగా కోతకు గురవుతుందని, పంటలు నష్టపోతామని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### ప్రజలు లేకుండానే ప్రజాభిప్రాయ సేకరణ...

కొన్ని ఏండ్లుగా ప్రకృతిని విధ్వంసం చేస్తూ కోట్లు గడిస్తున్న మిడ్ వెస్ట్ గ్రానైట్ యాజమాన్యం తమ సామ్రాజ్యాన్ని మరింత విస్తృతం చేసుకునేందుకు 9.87 హెక్టార్ ల విస్తరణ పేరుతో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని గత మంగళవారం క్వారీలో ఏర్పాటు చేసింది. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో నడిచింది. ప్రజాభిప్రాయ సేకరణ ఉందని చుట్టుపక్కల గ్రామాలలోని నల్లబండగూడెం, మంగలి తండా గ్రామస్తులకు నేరుగా సమాచారం ఇవ్వకుండా కేవలం వారికి అనుకూలమైన వ్యక్తులకు మాత్రమే సమాచారం ఇచ్చి విస్తరణకు అనుకూలంగా చెప్పించుకున్నారనే వార్తలు స్థానికంగా గట్టిగానే వినిపిస్తున్నాయి. ప్రజాభిప్రాయ సేకరణ అంటే గ్రామాలలో చాటింపు వేయించి ప్రజలకు నేరుగా సమాచారం ఇవ్వాలి కానీ కొంతమంది నాయకులకు మాత్రమే సమాచారం ఇవ్వడం ఏమిటనే ప్రశ్నలు వేస్తున్నట్లు తెలుస్తుంది. గతంలో క్వారీ ఏర్పాటు సమయంలో మీకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం, మీ గ్రామాలను అభివృద్ధి చేస్తామని నమ్మించి మమ్మల్ని నట్టేట ముంచారని ఇప్పుడు అభివృద్ధి మాట దేవుడెరుగు బ్లాస్టింగ్ దాటికి ప్రతిరోజు రాత్రి బిక్కు, బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నామనే వార్తలు స్థానికంగా వినిపిస్తున్నాయి. జాతీయ రహదారికి అనుకొని ఉన్న మా రహదారుల అధ్వానంగా ఉన్నాయని ఈ క్వారీ పుణ్యాన రహదారులు కూడా మాకు సరిగ్గా లేవంటూ వారు వాపోతున్నారు. మా జీవనం అస్తవ్యస్తంగా మారిందని అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని అధికారులు వారిచే మామూళ్ల మత్తులో తూగుతున్నారని స్థానికుల ద్వారా ఆరోపణలు వినిపిస్తున్నాయి. మంగళవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంను పరిగణంలోకి తీసుకోకుండా నేరుగా కలెక్టర్ క్వారీ వద్దకు వచ్చి పరిశీలన చేసి, వాస్తవికంగా గ్రామస్తుల అభిప్రాయం తెలుసుకొని తదనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో కొంతమంది తమకు అనుకూలంగా మాట్లాడేందుకుగాను గ్రానైట్ నిర్వాహకులు వారికి ముందస్తుగా ముడుపులు చెల్లించినట్లుగా విశ్వసనీయంగా తెలుస్తుంది.

### బాంబు బ్లాస్ట్ లతో హోరెత్తిస్తున్నారు..

### కనక లింగయ్య, మంగలి తండా రైతు

మిడ్ వెస్ట్ క్వారీలో బాంబ్ బ్లాస్ట్ లు బాగా జరుగుతున్నాయి. దీంతో రైతుల వ్యవసాయ బావులన్నీ బూడుతున్నయ్. నీరు లేక పంట పొలాలకు భారీ నష్టం జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదు. నెల రోజుల క్రితం భారీ బాంబ్ బ్లాస్ట్ కు పొలంలో కలుపుతీస్తున్న మహిళలపై గ్రానైట్ రాయి కొద్దిపాటి



దూరములో పడ్డది. ఇది రెండోసారి కావడంతో పొలంలో పనిచేయడానికి కూలీలు సైతం రావడంలేదు. అధికారులకు చెప్తే పట్టించుకోరు..



# దుర్గమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వేముల దంపతులు



చిట్యాల ఆగస్టు 22(ప్రజాజ్యోతి ప్రతినిధి):

శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా చిట్యాల పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. 108 లీటర్ల ఆవుపాలతో అమ్మవారికి క్షీరాభిషేకం చేశారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, డైరెక్టర్లు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద ఆశీర్వచనం అందించి సత్కరించారు. అమ్మవారికి ఆవుపాలతో వారు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, సీఐ నాగరాజు, పోకల దేవదాసు, వనమా వెంకటేశ్వర్లు, చిన్న మల్లయ్య, లక్ష్మీ నరసయ్య, పాటి మాధవరెడ్డి, హనుమంతు, పందిరి రమేష్, బుద్ధ కృష్ణమూర్తి, బెల్లి సత్తయ్య, పూల బాషయ్య, బొబ్బల పాండు రెడ్డి, బాదం బిక్షపతి, పోల యాదగిరి, ఎద్దులపురి కృష్ణ, బొబ్బల రామ్ రెడ్డి, దుబ్బాక అమరేందర్ రెడ్డి, కొసనం అశోక్, కాచం కృష్ణయ్య, ఏర్పుల పరమేష్, రేముడాల మధు, జంపాల వెంకన్న, దాసరి వెంకటేష్, జిట్ట రవి, ఆలయ కమిటీ డైరెక్టర్లు గంజి వెంకటేశం, వరకాంతం నర్సిరెడ్డి, జిట్ట సాయిలు, ఆలయ ముఖ్య అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, సహ అర్చకులు గోవిందు శర్మ, శుభం మిశ్రా, దుర్గేష్, సూరజ్ మహిళా భక్తులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# పోచంపల్లిలో పనుల జాతర ప్రారంభం

- 107 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత
- ఎంపీడీఓ ఆర్.భాస్కర్

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)

మండలంలోని గ్రామ పంచాయతీలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమాన్ని శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ భాస్కర్ గ్రామ సభలు నిర్వహించి పనుల జాతర గురించి ప్రజలకు వివరించారు. అలాగే పనిచేసిన కూలీలను సన్మానించడం జరిగింది. పశువుల షెడ్లు -20, గొర్రెల షెడ్లు-2, వ్యక్తిగత ఇంకుడు గుంతలు-85 (సుమారు రూ. 26 లక్షల విలువైన) పనులు మంజూరీ చేస్తూ 107 మంది లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్. భాస్కర్ ఎంపీవో మజీద్ ఏపీవో కృష్ణమూర్తి వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీకార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, రైతులు,ఉపాధి హామీ కూలీలు ప్రజలు హాజరయ్యారు.



# తుంగతుర్తిలో మార్వాడి వ్యాపారాలకు గో బ్యాక్ అంటూ నిరసన ర్యాలీ....



**తుంగతుర్తి, ఆగస్టు 22, (ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి మండల కేంద్రంలో శుక్రవారం ఓయూ జేఏసీ పిలుపు మేరకు “మన ఊరు %-% మన దుకాణం” నినాదంతో మార్వాడీల వ్యాపారాలపై వ్యతిరేకంగా స్థానికులు వ్యాపారులు నిరసన ర్యాలీని చేపట్టారు. స్థానిక వ్యాపారులు మెయిన్ రోడ్డు చౌరస్తా వద్ద గుమికూడి నినాదాలు చేస్తూ, నిరసన ర్యాలీ చేశారు. మన వ్యాపారాలను ప్రోత్సహించాలని మార్వాడి వ్యాపారాలను వ్యతిరేకించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపారస్తులు మాట్లాడుతూ, మన ఊరు మన వ్యాపారం నినాదం తోనే శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. వారి వ్యాపారాల వల్ల మా వ్యాపారాలు తీవ్రంగా నష్టపోతున్నాయని అన్నారు. స్థానిక వ్యాపారులు జిఎస్టి బిల్లుతో వ్యాపారం చేస్తుంటే మార్వాడి వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి జిఎస్టి, లేకుండా బిల్లులు ఇవ్వకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. మార్వాడీల వలన స్థానిక వ్యాపారులు ఆర్థిక నష్టాలు ఎదుర్కొంటున్నారని, మన ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయన్నారు. అందుకే మన ఊరు %-% మన దుకాణం కోసం మేము పోరాడుతున్నాం అని, వారు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో మొబైల్, క్లాత్, గోల్డ్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్స్, హార్డ్వేర్ %�డ% సిమెంట్, కిరాణం యూనియన్లు, నాయకులు వ్యాపారస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

**తుంగతుర్తి, ఆగస్టు 22,(ప్రజా జ్యోతి):**

డిపార్ట్మెంట్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న స్కూల్ ఎర్త్ క్లబ్, యంగ్ ఎర్త్ లీడర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఔషధ మొక్కలను నాటి వాటి యొక్క ఉపయోగాల గురించి పిల్లలకు పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు. భావితరాల మనుగడకు మొక్కలను నాటి పెంచాల్సిన అవసరం ఉన్నదని, పచ్చదనం పెంపొందించడంలో విద్యార్థులందరూ భాగస్వా ములు కావాలని కోరారు. మొక్కలు ఎక్కువగా నాటడం వలన వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని అందుకే మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య, మెంటార్ టీచర్ యాకయ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఎంగ్ ఎర్త్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి నుండి గజ్వేల్, హన్మాపురం వెళ్ళే గుంతల మాయమైన రోడ్డుకు మరమత్తులు చేయాలి

**– గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**




**భువనగిరి,ఆగస్ట్ 22 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా నుండి గజ్వేల్,ప్రజ్ఞాపూర్, సిద్దిపేట వెళ్లే రోడ్డు గుంతల మయంగా,మారి ప్రమాదాలకు కారణమవుతున్న పరిస్థితు లలో కనీసం స్థానిక శాసనసభ్యులు,ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకో వడంలేదని గుంతల మయ మైన,రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. శు క్రవారం భువనగిరి నుండి హనుమాపురం మీదుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ సిద్దిపేట వెళ్లే ప్రధాన రహదారి గుంతల,మయంగా మారి వర్షం వస్తే రాత్రి సమయాల్లో గుంతలు కనిపించక అనేక మంది,కిందపడి ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయని వారు అన్నారు. ఇట్టి విషయంపై అనేకసార్లు అధికారుల దృష్టికి స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హన్మాపురం మర్యాల చీకటిమామిడి,గ్రామాల నుండి వందలాది మంది ప్రజలు విద్యార్థులు వ్యాపారస్తులు భువనగిరి జిల్లా కేంద్రానికి వస్తుంటారు వేల వాహనాలు, పెద్ద పెద్ద వాహనాలు ప్రయాణి స్తుంటాయి,ఎప్పుడు ఎలా ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందని, ఇట్టి విషయంపై అనేకమార్లు వినతిపత్రాలు,నిరసనలు చేసిన కనీసం స్పందన లేదని వెంటనే స్థానిక శాసనసభ సభ్యులు,ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డు మరమత్తులు చేయాలి అని వారు డిమాండ్ చేశారు. ఎడల పెద్ద ఎత్తున ధర్నా నిర్వహి స్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్,ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు,వంశీ చింటు,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి ఇంటి కలను నెరవేరుస్తాం : ఎమ్మెల్యే సామెల్

**కోలాటంతో ఘనంగా స్వాగతం పలికిన గిరిజన మహిళలు**

**గుడి తండ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోసి ప్రారంభించిన ఎమ్మెల్యే**

**తుంగతుర్తి, ఆగస్టు 22, (ప్రజా జ్యోతి):**

ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి ఇంటి కలను నెరవేర్చడమే లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ స్పష్టం చేశారు. శు క్రవారం మండల పరిధిలోని గుడి తండా గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి లబ్ధిదారులను ఆశీర్వదించారు. తొలుత గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ



లక్ష్యమన్నారు. మొదటి విడతలో మంజూరైన ఇండ్లను వచ్చే ఉగాది నాటికి పూర్తి చేసి గృహప్రవేశాలు నిర్వహించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. దేశంలో పేదల కోసం కూడు, గుడ్డ, నీడ కల్పించాలనే లక్ష్యంతో నాటి ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ దేశ ప్రజలకు ఎంతో సేవ చేశారని సభాపతి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరిగిందని ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం కూడా అదే ఆశయంతో పని చేస్తుందని ఆయన తెలిపారు. అందుకే రాష్ట్రంలోని పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరిగిందని, మంజూరైన వాళ్ళు వెంటనే పనులను మొదలు పెట్టి పూర్తి చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా మొత్తం నాలుగు విడతల్లో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలోనే డబ్బులు జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. బేస్మెంట్ గాని, గోడలు గాని, శ్లాబ్గాని నిర్మాణం పూర్తిచేసుకుంటే అధికారుల కోసం ఎదురుచూడకుండా లబ్ధిదారులే ఫోటో తీసి మొబైల్ యాప్లో అప్లోడ్ చేసినా కూడా డబ్బులు లబ్దిదారుల ఖాతాలో వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఓట్లు వేసిన, వేయనోళ్ళు అనే బేధం లేకుండా రాజకీయాలకు అతీతంగా పేదలకు అందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందుతాయని ఆయన పేర్కొన్నారు. ఇండ్ల మంజూరు విషయంలో అర్హులైన పేదలను గుర్తించి వారి సొంత ఇంటి కలను నెరవేర్చే విధంగా స్థానిక నాయకులు, అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని ఇది పనిచేసే ప్రభుత్వమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల అధ్యక్షుడు దొంగరీ గోవర్ధన్,గ్రామ శాఖ అధ్యక్షుడు జైపాల్ నాయక్, గ్రామ సీనియర్ నాయకులు రాంసింగ్ నాయక్,ఎస్టీ సెల్ అధ్యక్షులు వెంకన్న నాయక్, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, సుంకరి జనార్ధన్, సంవిధాన్ మండల అధ్యక్షుడు మాచర్ల అనిల్, పెద్ద బోయిన అజయ్, కొండరాజు,బ్లాక్ కాంగ్రెస్ మహిళా కమిటీ అధ్యక్షురాలు పచ్చిపాల సుమతి, దాయం ఝాన్సీ రాజిరెడ్డి,దాసరి శ్రీను,కలకోట్ల మల్లేష్, కాసర్ల గణేష్, రామ్ సింగ్, వెంకన్న, పూల నాయక్, తేజ నాయక్, సైదా నాయక్, నంద్యా, పూల నాయక్, శ్రీను తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ యువజన సంఘాల నాయకులు , జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# కోదాడ సహకార సంఘ బ్రాంచ్ గుడిబండ ఎరువుల స్టాక్ పాయింట్ని

**కోదాడ రూరల్ ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**

ఈరోజు నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కోదాడ ఏడి పి ప్రశాంతి మరియు ఏవో రజిని పరిశీలించారు ,యూరియా కొరత లేదు అందరికీ అందుబాటులో ఉన్నది అని తెలుపుతూ ప్రతి ఒక్క రైతు నానో యూరియాను వరి పై స్ప్రే చేయవలసిందిగా తెలియజేసినారు, ఎకరానికి 500 గ్రాములు నానో యూరియా స్ప్రే చేయాలి, అలాగే అనేక రకాల పురుగు మందులతో కలిపి కూడా పిచికారి చేయవచ్చును. ఈ విధంగా చేసిన చౌ రైతులకు సమయం కూడా ఆదా అవుతుంది అని తెలిపినారు ,రానున్న రోజుల్లో నాను యూరియాను విరివిగా వాడవలసింది గా రైతులకి సూచనలు చేసినారు ఈ కార్యక్రమంలో కోదాడ పీఏసీఎస్ చైర్మన్




ఓరుగంటి శ్రీనివాసరెడ్డి సెంటర్ ఇన్చార్జి సురేందర్ రెడ్డి రైతులు ఖమ్మం ఉపేందర్ ,రవి ,ఏసు రైతులు పాల్గొన్నారు

## నూతన మండలకేంద్ర వర్తక వ్యాపార సంఘం కమిటీ ఎన్నిక



**ఆత్మకూర్ ఎం ఆగస్ట్ 23(ప్రజా జ్యోతి)**

శుక్రవారం రోజున మండలకేంద్రలోని వ్యాపారాలు నిర్వహించే వ్యాపారస్తులు వర్తక వ్యాపార సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా బొబ్బల ఇంద్రారెడ్డి ఉపాధ్యక్షుడిగా చెరుకు విష్ణు, ప్రధాన కార్యదర్శి గా పైళ్ళ దామోదరరెడ్డి కార్యదర్శి గా శామకూర శివకుమార్ సోషల్ మీడియా కన్వీనర్ గా బూడిద శేఖర్ కార్యవర్గ సభ్యులుగా లోడి నరేష్ నల్ల నర్సయ్య రంగ శేఖర్ అంబోజి శీను నంగునూరు బ్రహ్మచారి వంగరి ఋషి పంజాల రామకృష్ణ లోడి శ్రీనివాస్ ఎస్.కె జామియా అఫ్జల్ ముక్కి వినోద్ మాటూరు శంకర్ కొప్పుల శివప్రసాద్ రెడ్డి ఎండి కాజా పైల ప్రశాంత్ రెడ్డి పంగ కుమార్ నాగన్న నర్సిరెడ్డి తోటకూరి శేఖర్ తదితర వ్యాపారులు పాల్గొన్నారు.

## రిషిత డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



కోదాడ టౌన్ ,ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):

రిషిత డాన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో, ప్రపంచ జానపద దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం, ఏర్పాటు చేశారు. చిన్నారుల చేత మొక్కలు నాటించారు. అలాగే ఆగస్టు 22న ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్క కళాకారుడు జరుపుకునే డే ప్రపంచ జానపద దినోత్సవం అని ఈ ప్రపంచ దినోత్సవ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు రచిత డాన్స్ అకాడమీ డ్యాన్స్ మాస్టర్ సతీష్. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు నూతన భవనం లోకి ఎస్ టి ఓ కార్యాలయం...

### నూతన భవనాన్ని ప్రారంభించిన.. ఎమ్మెల్యే సామెల్



**తుంగతుర్తి, ఆగస్టు 22,(ప్రజా జ్యోతి):**

గత కొన్ని సంవత్సరాలుగా శిథిలమైన భవనంలో బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించిన ఎస్ టి ఓ సిబ్బంది నూతన సొంత భవనంలోకి మారడంతో ఉద్యోగులు సిబ్బంది వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ రూ.20 లక్షల రూపాయల నిధులతో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మించిన నూతన ఉప కోశాధికారి భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు ఈ నూతన భవనాన్ని ప్రారంభించినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి. ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్. కాంగ్రెస్ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, పచ్చిపాల సుమతి, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, జిల్లా ట్రెజరీ అధికారి రవికుమార్ ఎస్ టి ఓ వెంకన్న. తాసిల్దార్ దయానందం. ఎంపీడీవో శేషు కుమార్ తో పాటు కాంట్రాక్టర్ సంకినేని రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి భవనంకూలి వ్యక్తిమృతి



**చింతపల్లి ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)**

సిలిండర్ పేలి వ్యక్తి మృతి సంఘటన చింతపల్లి మండలంలోని శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.ఎస్సై రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండలం తీర్మలాపురం గ్రామానికి చెందిన గార్లపాటి రాములు (80) తన నివాసంలో ఉంటున్నాడు.శుక్రవారం అర్ధరాత్రి ప్రాంతంలో భారీగా శబ్దం రావడంతో ఇంటి చుట్టుపక్కల వాళ్ళు వచ్చి చూడగా గ్యాస్ సిలిండర్ పేలడంతో భవనం పూర్తిగా ధ్వసం కావడంతో నివాసంలో ఉన్న రాములు శితిలాల్లో ఇరుక్కొని మృతి చెందినట్లు తెలిపారు .సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టానికి నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ధవాఖానకు పంపించారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు.



## జానపద వృత్తి కళాకారులను రక్షించుకుందాం

నాంపల్లి,ఆగస్టు,22(ప్రజా జ్యోతి):జానపద వృత్తి కళాకారులను రక్షించుకుందాం అని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు.ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాంపల్లి లో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో కలలనే వృత్తిగా భావించి వినోదాలనీ, విజ్ఞానాన్ని అందిస్తూ అహ్లాద పరిచే కళాకారులకు ఆదరణ కరువై నేడు ఇంటర్నెట్, టీవీ సినిమాలు వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల కళాకారులకు జానపద కళాకారులకు ఆదరణ తగ్గింది. ప్రభుత్వాలు కళాకారుల ఆదుకోవాలని అన్నారు. ఆటపాటలతో అధికారం చేపట్టే ప్రభుత్వాలు ఉన్నాయి కానీ వాళ్లకి సరైన ఆదరించక ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర ఇబ్బందులకు గురవుతూ పిల్లల్ని చదివించుకోలేని స్థితి ఉంది. గ్రామీణ ప్రాంతాలలో భాగవతం, చెక్కభజన, కోలాటం, అల్లాకే నామ్ వంటి బుర్రకథలు ఇలాంటి కళారూపాలు ఎన్నెన్నో ఉన్నాయి.

## వలిగొండ లోతుకుంట ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో వార్డెన్ పోస్ట్ భర్తీ చేయాలి

**వలిగొండ ఆగస్టు 22 ప్రజా జ్యోతి**



వలిగొండ ఆదర్శ పాఠశాలల్లోని బాలికల వసతి గృహాన్ని ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ హాస్టల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. హాస్టల్లో వార్డెన్ లేక సమస్యలు చెప్పుకోవడానికి ఎస్ ఓ రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.అదేవిధంగా హాస్టల్లో కరెంటు సౌకర్యం లేక చీకట్లో ఉండాల్సిన పరిస్థితి ఎదురవుతున్నాయి అన్నారు. మండలంలో ఉన్న మండల అధికారులు పర్యటనకు వస్తావున్నారు పోతావున్నారు. కానీ సమస్యలు మాత్రం అలాగే మిగిలిపోయిన పరిస్థితి ఉందన్నారు. హాస్టల్లో కనీసం మిక్సీ గ్రైండర్ వాటర్ సౌకర్యం చుట్టూ పక్కల పరిశుభ్రత లేకుండా అక్కడ ఉండాల్సిన కేర్ లేకుండా నానా రకాలుగా విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటా ఉన్నారు. గత సంవత్సరంలో వచ్చిన విద్యార్థులు ఈ సంవత్సరంలో వచ్చిన విద్యార్థులు ఇప్పటికి ఎవరు ఒక్కసారి ఎస్ ఓ ను చూసిన పాపమే లేదన్నారు.వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వలిగొండ లోతుకుంట హాస్టల్ సందర్శించాలన్నారు. హాస్టల్ సంరక్షణలో నిర్లక్ష్యం వాయిస్తా ఉన్న ఎస్ఓపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మైసొల్ల నరేందర్, నాయకులు సాయి,వినయ్, ఫాతిమా, భవాని, చందు, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గురుకులాలు ప్రతిభకు చిరునామాగా నిలవాలి

## విద్యార్థుల్లో నైపుణ్యాన్ని ఉపాధ్యాయుల పెంపొందించాలి

### - జిల్లా సహకార అధికారి పత్యా నాయక్

దామరచర్ల, ఆగస్టు 22,( ప్రజాజ్యోతి ):







ప్రభుత్వ గురుకులాలు ప్రతిభకు చిరునామాలుగా మారాలని జిల్లా సహకార అధికారి, మండల ప్రత్యేక అధికారి పత్యా నాయక్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర గిరిజన బాలికల గురుకుల కళాశాల నందు నిర్వహించిన ఫ్రెషర్స్ డే సందర్భంగా పాల్గొన్నారు. ఇటీవల క్రీడలలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన పదిమంది బాలికలకు పతకాలు ప్రశంసా పత్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంతరం ఉపాధ్యాయులు విద్యార్థులను పర్యవేక్షిస్తూ విద్యతోపాటు క్రీడలలో ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించి వారి ఇష్టాలకు అనుగుణమైనటువంటి క్రీడలను గుర్తించి, అందులో నిష్ణాతులుగా రాణించే విధంగా కృషి చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ప్రతిభ ఎవరికి సోత్తు కాదని, మట్టిలో మాణిక్యాలు లాంటి గ్రామీణ ప్రాంత బాలికల సమగ్ర క్రీడాశక్తిని, నైపుణ్యాన్ని వెలికి తీసి వారి ఇష్టాలకు అనుగుణమైనటువంటి రంగాలలో ప్రోత్సహించే విధంగా ప్రణాళిక ఏర్పాటు చేసుకొని ఉపాధ్యాయులు పనిచేయాలని కోరారు. సామాజిక పౌరులుగా ఎదిగే బాలికలకు క్రమశిక్షణ నైతికత పెద్దలను గౌరవించే తత్వాలనుపెంపొందించాలని కోరారు. ఆరోగ్య పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరించాలని గురుకుల సిబ్బందిని ఆదేశించారు. అనంతరం భవిత కేంద్రం, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట మండల విద్యాధికారి బాలాజీనాయక్,ప్రిన్సిపాల్ సుజాత తదితరులు ఉన్నారు.

# బిజెపి నాయకులు ముందస్తు అరెస్ట్




మునగాల ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):-

మార్వాడీలు గో బ్యాక్ అనే నినాదంతో హైదరాబాదులో నిర్వహించే ధర్నా కార్యక్రమానికి బయలుదేరిన మునగాల మండల బిజెపి పార్టీ నాయకులను మునగాల పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో బిజెపి మండల అధ్యక్షులు మైలపూ శెట్టి నాగేశ్వరరావు ,మండల ప్రధాన కార్యదర్శి పనస రమేష్, వేముల వీరబాబు, ఓబీసీ అధ్యక్షులు సైదులు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మండవ చిన్న సైదులు ,మండల మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్ గంజాయి పై ఉక్కు పాదం



నాగారంఆగస్టు 22 ప్రజా జ్యోతి.

సూర్యాపేట ఎస్పీ కార్యాలయంలో నెలవారి క్రైమ్ మీటింగ్ నందు జిల్లాలో ఉత్తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా నాగారం ఎస్సై ఐలయ్య గారిని గుర్తించి , అతనిని అభినందించి ఎస్పీ గారి చేతుల మీదుగా రివార్డ్ అందుకున్న సందర్భంగా మీడియా "చిట్ చాట్ "లో మామునూరి. ఐలయ్యవిలేకరులతో ఏడాది అనుభవాల షేరింగ్గణేష్ ఉత్సవాలకు పటిష్ట వ్యూహం సివిల్ వివాదాల్లో చట్టాలపై అవగాహన కల్పిస్తూ.... క్రిమినల్ కేసుల్లో నిందితులకు కౌన్సిలింగ్ లు ఇస్తూ.... మరోవైపు ప్రజల భద్రతకు భరోసా కల్పించేలా గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తూ.... ఉన్నతాధికారుల సూచనల మేరకు నాగారం మండలంలో శాంతిని నెలకొల్పిన సూపర్ పోలీస్ , సబ్ ఇన్స్పెక్టర్ మామునూరి. ఐలయ్య ఇక్కడ విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో మండల విలేకరులతో చిట్ చాట్ నిర్వహించారు.

# ఘనంగా శోయేబుల్లా ఖాన్ వర్ధంతి



భువనగిరి,ఆగస్ట్ 22

(ప్రజాజ్యోతి)శుక్రవారం భువనగిరి పట్టణంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద మైనార్టీస్ జర్నలిస్ట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో కమిటీఅధ్యక్షుడు ఎండి,సుజావుద్దీన్ అధ్యక్షతన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నిర్భయ జర్నలిస్టు మత,దురహంకార వ్యతిరేకి అమరుడు శోయబ్ ఉల్ల ఖాన్ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎండీ సుజాఉద్దీన్ మాట్లాడుతూ నిరంకుశత్వానికి, బానిసత్వానికి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ తన పత్రిక ఇమ్రేజ్ ద్వారా ప్రజలలో అవగాహన పెంచిన గొప్ప వ్యక్తి అని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. .ప్రజా సంఘాల నాయకులు బట్టు రాంచంద్రయ్య .ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ షేక్ హమీద్ పాష, గౌరవ సలహాదారుడు ఇబ్రహీం బియబాని, కోశాధికారి బైరపాక సిరిల్, సహాయ కార్యదర్శి షేక్ రషీద్, సభ్యులు జమాల్, సామాజిక కార్యకర్త షరీఫ్, సైపులహా పాల్గొన్నారు.

# కోదాడలో గో బ్యాక్ మార్వాడి ఉద్యమానికి మద్దతు


కోదాడ టౌన్,ఆగస్టు 22 ( ప్రజా జ్యోతి):



మార్వాడి గో బ్యాక్ అంటూ కోదాడ పట్టణంలో స్వచ్ఛందంగా పలు షాపులు బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కాశీనాథం ఫంక్షన్ హాల్లో వర్తక సంఘం అధ్యక్షుడు కిషోర్ మాట్లాడుతూ. కోదాడ లో మార్వాడీలు చొరబడి లోకల్ గా ఉన్న వ్యాపారాలు వారి వల్ల దెబ్బతింటున్నాయని రెండో రకం వస్తువులు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. వినియోగదారులను వ్యాపారస్తులను నష్టపరుస్తున్నారని తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని చిరు వ్యాపారస్తులను చిన్న దుకాణాలను ఆదుకోవాల్సిందిగా వారు కోరారు. కార్యక్రమంలో కొత్తూరు పూర్ణయ్య, కొత్త శ్రీనివాస్ చల్ల విజయ శేఖర్, పిల్లుట్ల శ్రీనివాస్, రేవూరి వెంకటాచారి, వర్తక సంఘం సభ్యులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి సమావేశం

మల్లేపల్లి, ఆగస్టు 22, (ప్రజాజ్యోతి)



మల్లేపల్లి పట్టణం లోని పోలీస్ స్టేషన్లో వినాయక చవితి నిమజ్జనం ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సి ఐ నవీన్ కుమార్ అన్నారు. కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పట్టణంలోని అన్ని పార్టీల నాయకులు కుల సంఘాలు మత సంఘాలు నాయకులు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ హిందూ ముస్లిం సోదరులు ప్రశాంతమైన వాతావరణం జరుపుకోవాలని, శోభయాత్ర సమయంలో వివిధ శాఖల అధికారులతో తమ శాఖలను సమన్వయంతో నిమజ్జనానికి ఇలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వినాయక మండపాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28 నుండి ఆలేరు లో 69వ పాఠశాల స్థాయి క్రీడలు ప్రారంభం



ఆలేరు, ఆగస్టు 22(ప్రజా జ్యోతి) : ఆలేరు మండలంలో 69వ పాఠశాల స్థాయి క్రీడలు ఈనెల 28, 29, 30 తేదీలలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మీ తెలిపారు. ఆలేరు పట్టణంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో బుధవారం మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ, ఎస్ జి ఎఫ్ క్రీడలను టోర్నమెంట్ కం ఎంపికల విధానంలో నిర్వహించనున్నట్లు వివరించారు. విద్యార్థుల వయోపరిమితి అర్హతలు కూడా ప్రకటించారు.అండర్-14 బాలబాలికల విభాగంలో 1.1.2012 తర్వాత జన్మించినవారు మాత్రమే అర్హులని, అండర్-17 బాలబాలికల విభాగంలో 1.1.2009 తర్వాత జన్మించిన విద్యార్థులు మాత్రమే అర్హులని తెలిపారు. క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మండల విద్యాధికారి సూచించారు.

# కోదాడకు రీజినల్ సెంటర్ మంజూరుకు కృషి

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి ధర్మానాయక్



**కోదాడ టౌన్, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):**

కోదాడ కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అనుబంధంగా ఉన్న బిఆర్ అంబేద్కర్ స్టడీ సెంటర్ కు రీజినల్ స్టడీ సెంటర్ ను మంజూరు చేసేందుకు కృషి చేస్తానని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బానోతు ధర్మానాయక్ అన్నారు. శుక్రవా రం కోదాడ కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు అనుబంధంగా ఉన్న బిఆర్ అంబేద్కర్ ఓపెన్ ఎస్టీ స్టడీ సెంటర్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీజినల్ సెంటర్ ఏర్పాటు వల్ల దూర విద్యలో చదివే సైన్స్ విద్యార్థు లకు ప్రాక్టికల్ తరగతుల కోసం నల్లగొండకు రాకుండా ఇక్కడే ప్రాక్టికల్ నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ దూరవిద్య ద్వారా చదువు మధ్య లో మానేసిన వారు తిరిగి చదువులు కొనసాగించి ఉన్నత విద్య పూర్తిచేసే అవకాశం ఉందన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో కోయ, చెంచు వికలాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఎలాంటి కోర్సు ఫీజు చెల్లించ కుండా ఉన్నత విద్య చదువు కునే అవకాశం కల్పిస్తున్నామ న్నారు. కమిషనర్ దేవసేన, యూనివర్సిటీ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి ఆదేశాల మేరకు ప్రతి స్టడీ సెంటర్లో 500 మంది విద్యార్థులు చేరేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తు న్నామన్నారు. రెగ్యులర్ విద్యా ర్థుల మాదిరిగా దూరవిద్య విద్యార్థులకు కూడా త్వరలో స్కాలర్షిప్ లు మంజూరు చేసేం దుకు ప్రభుత్వం అనుకూలంగా ఉందని త్వరలోనే విద్యార్థులకు ఆ సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్, స్టడీ సెంటర్ కౌన్సిలర్లు అడ్మిషన్లు పెంచేందుకు ప్రత్యేక దృష్టి పెట్టి కృషి చేయాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం అడ్మి షన్లకు ఈనెల 30 చివరి తేదీ అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదసరాణి, జర్నలిజం ప్రొఫెసర్ యాదగిరి గౌడ్, వైస్ ప్రిన్సిపల్ చందా అప్పారావు, కోఆర్డినేటర్ జి సైదులు, బి సైదిరెడ్డి, అధ్యాపకులు శ్రీలత, ఫ్రాన్సిస్, ఎస్ఎం రఫీ, కే సైదులు, టి రాజు, సైదమ్మ, ఆకుల రాజు, జాక్టో సురేష్ నాయక్ తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్ఛదనం'లో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలి



**రామన్నపేట,ఆగస్టు 22 ప్రజా జ్యోతి**

పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తహసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం నాడు రామన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుకుడాల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వారు పాల్గొని మొక్కలు నాటి మాట్లాడారు. జీవకోటికి అత్యవసరమైన ప్రాణవాయువును అందించే మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం మనందరి బాధ్యత అని అన్నారు. వాతావరణ సమతుల్యతను కాపాడడంలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచుతూ వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డి. నాగరాజు, కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఎండి తకియోద్దీన్, గౌరవ సలహాదారులు కనుతాల శశిధర్ రెడ్డి, లవణం ఉపేందర్, ప్రధాన కార్యదర్శి కొండ మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు జినుకల శ్రీనివాస్, బోయపల్లి యాదయ్య, ఆర్గనైజర్ తెలుసూరి మల్లేశం, సహాయ కార్యదర్శిలు మీర్జా హర్షద్, నడిగోడి నాగేష్, ముత్యాల రమేష్, సాంస్కృతిక కార్యదర్శి నడిగోటి కృష్ణ, సభ్యులు మధ్యగల నరసింహా, నాగటి యాదయ్య, మాంద్ర సత్యనారాయణ, బొడ్డు పరశురాములు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైడే ఫ్రైడేలో భాగంగా ఆలేరు పట్టణంలో బ్లీచింగ్

**ఆలేరు, ఆగస్టు 22(ప్రజా జ్యోతి) :**

కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు వంద రోజుల ప్రణాళిక ఒక మార్పు, అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం మున్సిపాలిటీ కమిషనర్ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 8, 9, 10వ వార్డులలో బ్లీచింగ్ చల్లడంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను బి శ్రీనివాస్ పరిశీలించారు. ప్రజలు నివసించే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని , ఎక్కడపడితే అక్కడ చెత్త వెయ్యరాదని, నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఇంటి బయట నీరు నిల్వ చేయరాదని, పరిసరాలలో పిచ్చి మొక్కలు ఉండకుండా ఎప్పటికప్పుడు శు భ్రం చేసుకోవాలని, కాచి వడపోసిన నీటిని మాత్రమే వినియోగించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జగన్ మోహన్, వార్డు అధికారులు, ఆర్పీలు, పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రఘునాథపురంలో సీజ్ చేసిన ఇసుక 25న, వేలం

**రాజపేట, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**

రాజపేట మండలం రఘునాథపురం గ్రామ రెవెన్యూ పరిధిలో కదిరే రవీందర్ రెడ్డికి చెందిన సర్వేనెంబర్ 210లో అక్రమంగా డంపు చేసిన ఇసుక ఈనెల 25వ, తేదీన వేలం వేయనున్నట్లు తహసిల్దార్ ఇంద్రకర్ అనిత తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం నుండి ప్రత్యేకంగా ఉత్తర్వులను జారీ చేసి రఘునాథపురం గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేశారు. సుమారు 25 ట్రాక్టర్ల కు సమానమైన ఇసుక డంపు ఎస్సై అనిల్ కుమార్ పోలీసు సిబ్బంది ద్వారా గుర్తించి సీజ్ చేసినట్లు చెప్పారు. ఈనెల 25వ, తేదీన సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో 11:30 గంటలకు అట్టి ఇసుక వేలంపాట జరుగుతుందన్నారు. వేలం పాటలో పాల్గొనేవారు ముందుగానే 10వేల రూపాయలు డిపాజిట్ చెల్లించాలని తెలిపారు. అధికంగా వేలంపాట పాడి దక్కించుకున్న వారు వెంటనే పూర్తి డబ్బులు చెల్లించాలని తహసిల్దార్ తెలిపారు.

# బిజెపి నాయకులు ముందస్తు అరెస్ట్.



**నాగారం ఆగస్టు 22 ప్రజా జ్యోతి.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పోలీసులతో కూని చేయిస్తుందని బిజెపి బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కుంభం కరుణాకర్ అన్నారు. శు క్రవారం సచివాలయ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న నాగారం మండల బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి ఆదేశానుసారంబీజేపీ ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజా సమస్యలపై అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడాని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బిజెపి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. అరెస్ట్ అయిన వారిలో దేశి గాని నరసయ్య యాదగిరి నీలం లింగయ్య మల్లెపాక ఎలేందర్, ఉప్పలయ్య ఉన్నారు.

# బకాయి పాడి రైతుల బిల్లులు వెంటనే చెల్లించాలి : పాల చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్.

రాజాపేట ఆగస్టు 22 (ప్రజా జ్యోతి) మదర్ డైరీ బాకీ పడ్డ పాల బిల్లులను వెంటడే చెల్లించాలని రాజపేట పాల సొసైటీ చైర్మన్ వాడే రైతులు పలువురు చైర్మన్లు డిమాండ్ చేశారు. శుక్రవారం రాజాపేట మండల కేంద్రంలో రాజాపేట పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న బిల్లులను రైతులకు చెల్లించిన తర్వాతనే ఎలక్షన్ నోటిఫికేషన్ వేయాలని డిమాండ్ చేసారు. గతంలో గెలిసిన ఆరుగురు డైరెక్టర్లు డైరీ కి ఉత్సవ విగ్రహాలుగా మిగిలారే తప్ప వారి నుంచి ఎలాంటి ఉపయోగం లేదని విమర్శించారు. ఎలక్షన్లో గెలిపిస్తే బిల్లులు సరైన సమయంలో ఇస్తామని క్యాంపుల్లో చైర్మన్ సోదరులు హామీ ఇచ్చిగెలిచి సంవత్సరం అవుతున్నప్పటికీ బకాయి బిల్లులు పెరుగుతున్నాయే తప్ప తక్కువ చేసింది ఏమీ లేదని విమర్శించారు,

# పనుల జాతరలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ

**మండలంలో 32 గ్రామపంచాయతీలో 73 రకాల పనులు**

**నాంపల్లి మండల ఎంపీడీవో ఆర్కే శర్మ వెల్లడి**

నాంపల్లి, ఆగస్టు,22,(ప్రజా జ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శుక్రవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛభారత్ పనులను ప్రారంభించటకు గాను పనుల జాతరలో భాగంగా మండలంలోని 32 గ్రామపంచాయతీలో మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలో గ్రామానికి అవసరమయ్యే పనులు చెక్ డ్యామ్, ఇంకుడు గుంతలు, పర్యలేషన్ టాంక్స్,వ్యవసాయ బావులు, రోడ్డు నిర్మాణం, సిసి రోడ్లు, గ్రామ పంచాయతీ అంగన్వాడి కేంద్రాలు ఉపాధి హామీ పనులు చేపట్టవచ్చు. అలాగే వ్యక్తిగత పనులు రైతులు కూలీలకు అవసరమయ్యే పనులు పశువుల కొట్టాలు, పండ్ల తోటలు పెంపకం, నాటు కోళ్ల షెడ్డు, అజోల్ల పెంపకం, ఇంకుడు గుంతలు ,ఫారం ఫాన్స్ మొదలగు పనులు చేసుకోవచ్చని నాంపల్లి మండల అభివృద్ధి అధికారి ఆర్కే శర్మ తెలిపారు. వీటిలో శుక్రవారం 32 గ్రామపంచాయతీలో 73 పనులు పండ్ల తోటలు పెంపకం రైతులు 35, పశువుల కొట్టాలు 16, కోళ్ల షెడ్స్ 02, ఈత మొక్కల పెంపకం రైతులు 02, సామూహిక ఇంకుడు గుంతలు 18, మొత్తం 73 రకాల పనులు రూ.76 లక్షల 14వేలు విలువ చేసే పనులను సంబంధించి మంజూరు పత్రాలు గ్రామ సభలో పంపిణీ చేసి పనులు మొదలగు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ కార్యాలయం ప్రత్యేక అధికారి వాజీద్, ఎంపీఓ ఝాన్సీ, ఏపీఓ గుంటుక వెంకటేశం, ఈసీ లింగయ్య, టిఏ లు భాస్కర్, నాగయ్య, అంజయ్య, గోపాల్, గ్రామపంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, పెద్దయ్య, అజయ్ కుమార్, రవి ,మంజుల తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

### ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్ధవంతమైన సేవలు అందించాలి

### సిబ్బందికి కేటాయించిన కిట్ల పరిశీలన

### పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలి

### స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించాలి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ ఆగస్టు 22(ప్రజా జ్యోతి)**

నల్లగొండ పట్టణ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు, పోలీస్ స్టేషన్ పరిధిలోని భౌగోళిక పరిసరాలు, స్థితిగతుల వివరాలు గురించి సిఐ రాజశేఖర్ రెడ్డిని అడిగి తెలుసుకుని, రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి, సిబ్బందికి కేటాయించిన కిట్లను తనిఖీ చేయడం జరిగింది. అనంతరం, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ క్రైమ్ రికార్డ్, జనరల్ రికార్డ్స్ లు తనిఖీ చేసి ఎస్పీ మాట్లాడుతూ..





కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధిత ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా, వారి పట్ల తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. స్టేషన్ పరిధిలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్, పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ, వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. నేర నియంత్రణ, దొంగతనాల నివారానికి స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి, సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సిబ్బంది పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, పిడియస్ రైస్ అక్రమ రవాణా, జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి, గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి, కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక , నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, సిఐ రాజశేఖర్ రెడ్డి, యస్.బి సీఐ రాము, ఎస్సైలు గోపాల్ రావు, సైదులు, సతీష్, మరియు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# బ్యాంకుల్లో పెరిగిపోతున్న రుణభారం

### ఇక రైతులు భరించబోరు

### రుణమాఫీ హామీ విషయంలో

### రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు

### కాసాల వెంకట్ రెడ్డి

**నలగొండ ఆగస్టు 22(ప్రజా జ్యోతి)**

ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ హామీ ఇచ్చి,రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో హామీ నిలబెట్టుకోలేనందున బ్యాంకుల్లో రైతుల యొక్క పంట రుణం పెరిగిపోతుందని, పెరిగిపోతున్న రుణ భారాన్ని రైతులు భరించబోరని ఈ విషయాన్ని ప్రభుత్వం గ్రహించాలని భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కాసాల వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం కాసాల వెంకట్ రెడ్డి నల్గొండ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు




ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షలతో పాటుగా బ్యాంకుల్లో పెరిగిన వడ్డీ డబ్బులు కలుపుకొని మొత్తం సొమ్మును రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ విషయమై రైతుల పక్షాన తమ పోరు ఆపబోమన్నారు.నల్గొండ అసెంబ్లీ కన్వీనర్ బిక్షమాచారి, బిజెపి జిల్లా కౌన్సిలింగ్ మెంబర్స్ బొమ్మకంటి సైదులు పులకరం బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరాల నిరీక్షణ ఫలించిన వేళ...గ్రామాల్లో ఆనందకేళ..!

### వై టి పి ఎస్ లో ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న 355మంది నిర్వాసితులు

### గ్రామాల్లో వెల్లి విరిసిన ఆనందోత్సాహాలు

**మిర్యాలగూడ,ఆగస్టు22,(ప్రజాజ్యోతి):**

ప్రభుత్వం తలపెట్టిన ప్రతిష్టాత్మక పవర్ ప్రాజెక్టు కోసం.... విలువైన తమ భూములు అప్పగించిన గొప్ప త్యాగం వారిది... వారి త్యాగానికి గుర్తుగా ఉద్యోగాలు కల్పిస్తామని అప్పటి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి...సుమారు ఏడు సంవత్సరాలుగా పడిగా పులుకాస్తూ... ఎదురుచూపు వారిది....ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం వారి కలను నిజం చేస్తూ ఉద్యోగ పత్రాలు అందిస్తుండటంతో... ఎన్నాళ్లో వేచిన రోజు.... అందిరావటంతో దామరచర్ల మండలంలోని యాదాద్రి



పవర్ ప్లాంట్ పరిసర గ్రామాల్లో ఆనందోత్సవాలు వెల్లువెత్తుతున్నాయి. శుక్రవారం దామరచర్ల, తాళ్ల వీరప్పగూడెం, వీర్లపాలెం తదితర గ్రామాలకు చెందిన 355 మంది భూనిర్వాసితులకు హైదరాబాద్ లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. దీంతో ఆయా గ్రామాలలో నిర్వాసితుల కుటుంబాలతో పాటు, బంధువులు, స్నేహితులు ఆనందోత్సాహాలతో కేరింతల కొడుతుండగా, పండగ వాతావరణం నెలకొంది.ఎమ్మెల్యే కృషికి సాహెూ అంటున్న జనం :- భూ నిర్వాసితులకు పట్టాలు ఇప్పించడంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక కృషిని ఆయా గ్రామాల ప్రజలు హర్షిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక దశలో ప్లాంట్ పరిస్థితి ప్రశ్నార్ధకంగా మారిన సమయంలో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,మంత్రులను సమన్వయం చేసుకుంటూ అందరికీ పూర్తి పరిహారం అందించడంతోపాటు ముందుగా భూములు ఇల్లు కోల్పోయిన రెండు గ్రామాల ప్రజలకు 112 ఉద్యోగాలు ఇప్పించటంతో పాటు లావుని పట్టాలు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు కలిగిన రైతులకు కూడా జాబ్ కార్డులు అందిస్తానంటూ మాట ఇచ్చి ఇచ్చిన మాట ప్రకారం 355 మందికి జాబ్ కార్డులు ఇప్పించడంలో సఫలీకృత మయ్యాడు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే కృషిని ప్రత్యేకంగా కొనియాడుతున్నారు.



## అక్రమ అరెస్టులపై ఖండిస్తున్న మునుగోడు మండల పార్టీ అధ్యక్షులు పెంబల జానయ్య



మునుగోడు, ఆగస్టు, 22, (ప్రజా జ్యోతి )

భారతీయ జనతా పార్టీ చేపట్టిన అసెంబ్లీ ముట్టడిలో భాగంగా ఈరోజు తెల్లవారుజామున పోలీసుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్న బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ళ జానయ్య. మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్న పోలీస్ సిబ్బందిపై తగిన న్యాయం చేకూర్చాలని కోరుతూ ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పందుల యాదయ్య., మండల పార్టీ కార్యదర్శి అనిల్,. బూత్ కమిటీ అధ్యక్షులు పెరమళ్ళ రాము, బిజెపి పార్టీ నాయకులు మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు దాతల సహాయం అభినందనీయం



అనంతగిరి, ఆగస్టు 22 ప్రజా జ్యోతి:

అనంతగిరి మండల పరిధిలో అమీనాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు వాటర్ బాటిళ్లను పంపిణీ చేయడం జరిగింది పాఠశాలలోని హింది ఉపాధ్యాయులు ఎం ఏ గఫార్ సహకారంతో విద్యార్థినీ విద్యార్థులకు దాహం వేసినప్పుడు పడుతున్న ఇబ్బందులను గమనించి ఐదు వేల రూపాయలు విలువగల వాటర్ బాటిల్స్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత అధ్యక్షతన పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ దాత గఫార్ దాతృత్వాన్ని వారు కొనియాడారు ఇదేవిధంగా గ్రామంలో దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శకుంతల, హరినాథ్, శ్రీనివాసరావు, చందర్రావు మరియు గ్రామ పెద్దలు విశ్వేశ్వరరావు, కోటేశ్వరరావు,గ్రామ స్పెషల్ ఆఫీసర్ సతీష్ పాల్గొన్నారు.

### నూతన హెడ్మాస్టర్ ను సన్మానించిన ఉపాధ్యాయులు, సిబ్బంది

మిర్యాలగూడ, ఆగస్టు 22,(ప్రజాజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని ఇస్లాంపురం స్థానిక ఉర్దూ పాఠశాలలో శుక్రవారం నూతనంగా ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టిన వడ్డే రాజును ఉపాధ్యాయులు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా ప్రమోషన్ పై వడ్డే రాజు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రూబియా, అతియా తబుస్సుమ్, ప్రవీణ, శంసున్నిసా, ఇస్రత్ పర్వీన్, ఎస్.కె బాబా, అయుబ్ ఖాన్, అష్రఫ్ అహ్మద్, రామకృష్ణ, సోమేశ్వరరావు, ఖాజా మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# 48 గంటల్లో దొంగతనం కేసును చేదించిన కొండ మల్లేపల్లి పోలీసులు

మల్లేపల్లి, ఆగస్టు 22,(ప్రజాజ్యోతి)



కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొర్రోని తండా లో గత సోమవారం రాత్రి కొర్ర పట్టి భర్త ధంజా ఇంట్లో దొంగతనం జరిగిన విషయం విధితమే. ఈ దొంగతనానికి సంబంధించి బాధితులు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమోదు చేసి దర్యాప్తుని చేపట్టడం జరిగింది. ఈ దర్యాప్తును దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక ఆధ్వర్యంలో సీఐ నవీన్ కుమార్ ఎస్సై అజ్మీరా రమేష్ నేతృత్వంలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి 48 గంటల్లో కేసును చేదించడం జరిగింది. కోర్రోని తండా గ్రామానికి చెందిన కేతావత్ బద్య తండ్రి దేవుల (52) అనే వ్యక్తి తాళం పగలగొట్టి ఒక కేజీ వెండి 1,50,000 నగదు దొంగతనం చేసినట్లుగా పోలీసుల ముందు ఒప్పుకోవడంతో నిందితుడి వద్ద నుండి సొమ్మును స్వాధీనపరచుకొని కేతావత్ బద్యను జైలుకు తరలించడం జరిగిందని ఈ కేసును చాకచక్యంగా చేదించినటువంటి కొండమల్లేపల్లి సీఐ నవీన్ కుమార్, ఎస్సై అజ్మీరా రమేష్ క్రైమ్ సిబ్బంది వి హేము నాయక్, భాస్కర్లను నల్గొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర ప్రవర్ ప్రత్యేకంగా అభినందించినట్లు కొండమల్లేపల్లి సిఐ తెలిపారు.

# మిర్యాలగూడలో మొదలైన మార్వాడి హటావో...నినాదం ...!

## మార్వాడీలకు వ్యతిరేకంగా పలు వర్తక దుకాణాలు బంద్,బైకు ర్యాలీ

మిర్యాలగూడ, ఆగస్టు 22,( ప్రజాజ్యోతి):

మార్వాడీలకు వ్యతిరేకంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడలో పలు వర్తక దుకాణాలు బంద్ నిర్వహించారు. నాసిరకం వస్తువులు అమ్ముతూ స్థానిక ప్రజలను మోసం చేస్తున్నారంటూ నిరసన వ్యక్తం చేశారు.ఈ బందులో ఎలక్ట్రికల్, శానిటరీ,మొబైల్ ,పెయింటింగ్ షాప్ యజమానులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు.తెలంగాణ బచావో..మార్వాడి హటావో అంటూ నినాదాలు చేశారు. అనంతరం సాగర్ రోడ్ లోని ఫ్లైఓవర్ నుండి రాజీవ్ చౌక్ వరకు బైకులపై నిరసన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వర్తక సంఘం అధ్యక్షుడు హరి ప్రసాద్ మాట్లాడుతూ గుజరాత్,రాజస్తాన్ రాష్ట్రాలకు చెందిన మార్వాడీలు తెలంగాణకు వలస వచ్చి,ఇక్కడ నాసి రకం మోసాలకుపాల్పడుతున్నారనిఆరోపించారు.ప్రభత్వా నికి జిఎస్టి ఎగవేస్తూ తక్కువ ధరలకే వస్తువులను విక్రయిస్తూ తమ వ్యాపారాలను దెబ్బతీస్తున్నారు అన్నారు. ఎన్నో ఏళ్లగా వ్యాపారంతో జీవనం సాగిస్తూ స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న తమకు వలస వ్యాపారుల వలన తీవ్ర అన్యాయంజరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన వ్యాపారాలు లేక పనులు లేక స్థానిక వ్యాపారులు అవస్థలు పడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలు దుకాణాల




యజమానులు పాల్గొన్నారు.






# పోరాటాలతోనే రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టు సాధ్యం

**ఎత్తిపోతల ప్రాజెక్ట్ మంజూరు చేసే వరకు ప్రజలంతా పోరాడాలి**

**సాగునీటి కోసం జీవన్మరణ పోరాటాలు చేయాలి**

**నదులలో నీళ్లు ఉన్నా పాలకులకు చిత్తశుద్ధి కరువు**

**రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి విమర్శ**

**రాచకొండ ఎత్తిపోతలకు 1200 కోట్లు ఖర్చవుతుంది**

**రాచకొండ కు మూసి,కృష్ణ, గోదావరి నదుల నీళ్లు తేవచ్చు**

**ప్రజలు ప్రశ్నిస్తేనే ప్రాజెక్టు మంజూరు అవుతుంది**

**మ్యాపుల ద్వారా రైతులకు వివరించిన ఇంజనీర్**

**రిటైర్డ్ సాగునీటి ఇంజనీర్ ఇంద్రసేనారెడ్డి పిలుపు**

**రాచకొండ ఎత్తిపోతల పథక సాధన సదస్సులో వక్తలు**

**సంస్థాన్ నారాయణపురం,**

ఆగస్టు 22, (ప్రజాజ్యోతి) : ప్రజల దీర్ఘకాలిక పోరాటాలతోనే రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టు మంజూరు అవుతుందని రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సాగునీరు లేక మునుగోడు ప్రజలు పడుతున్న బాధలు రాష్ట్రంలో అందరికీ తెలుసు అన్నారు. ఫ్లోరోసిస్ వ్యాధికి మునుగోడు ఎగ్జిబిషన్ సెంటర్ గా మారిందన్నారు. నదులలో నీళ్ల ఉన్న పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడంతో దశాబ్దాల తరబడి సాగునీరు లేక ఈ ప్రాంత ప్రజలు అల్లాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ప్రాజెక్టుల మంజూరుకు ప్రజలు నిరంతర పోరాటాలు చేయాలన్నారు. శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టు సాధన సదస్సు జరిగింది. రైతు సంఘం నాయకుడు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి





అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమమే నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో జరిగిందన్నారు. తెలంగాణ ఏర్పడి 12 ఏళ్లు పూర్తి అవుతున్న నేటికీ సాగునీటిని తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలది ఒకే బాటలో నడుస్తున్నాయన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు లో భాగమే ఈ రాచకొండ ఎత్తిపోతల పథకమని వివరించారు. రాచకొండ ఎత్తిపోతల పథకం మంజూరు అయితేనే ఈ ప్రాంత ప్రజలకు సాగునీటి కష్టాలు తీరుతాయని వివరించారు. రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నాయని నదులలో నీళ్లు ఉన్న పాలకులలో చిత్తశుద్ధి కరువైందన్నారు. 500 కోట్లకు లోపు ఖర్చు అయ్యే ప్రాజెక్టులను కూడా ప్రభుత్వాలను పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ప్రాజెక్టులకు 22 వేల కోట్ల రూపాయలే బడ్జెట్లో కేటాయించారని, అప్పులు వడ్డీలు జీతాలు పోను కేవలం 10300 కోట్లు మాత్రమే ప్రాజెక్టుల నిర్మాణానికి మిగులుతున్నాయన్నారు. పాలకుల మెడలు వంచి ప్రాజెక్టును సాధించాలంటే ఉద్యమాలను నిరంతరం చేపట్టాలని ప్రజలను కోరారు.

## మూడు మార్గాల ద్వారా రాచకొండకు నీరు తేవచ్చు..

## రాచకొండ లిఫ్ట్ కు 1200 కోట్లు ఖర్చు

రాచకొండ లిఫ్టు పథకానికి 1200 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని రిటైర్డ్ సాగునీటి రంగ ఇంజనీర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. రాచకొండ లిఫ్ట్ ప్రాజెక్టు సాధన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాచకొండ లిఫ్ట్ ప్రాజెక్టు ద్వారా నీరు ఎలా తేవచ్చునో మ్యాపుల ద్వారా రైతులకు వివరించారు. సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు పూర్తిస్థాయిలో సాగునీటిని అందించడానికి రాచకొండ లిఫ్టు ప్రాజెక్టు డి పి ఆర్ లు తయారుచేసి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి అందించినట్లు తెలిపారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగమే ఎదుల్ల రిజర్వాయర్ ద్వారా కృష్ణ నది నీరు వస్తుందన్నారు. డిండి నుంచి లిఫ్ట్ చేస్తే చర్లగూడెం ప్రాజెక్టు వరకు పలు చెరువులు రిజర్వాయర్లు నింపుకుంటూ నీరు వస్తుందని, అక్కడి నుంచి రెండు లిఫ్టులను ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం మొత్తం సాగునీటితో కళకళలాడుతుందన్నారు. ఈ రాచకొండ లిఫ్ట్ ని మరింత విస్తృతపరిస్తే ఇబ్రహీంపట్నం హైదరాబాదు పట్టణాలకు తాగునీటిని అందించవచ్చునన్నారు. రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్ల వరకు మరో లిఫ్టను ఏర్పాటు చేస్తే 2500 కోట్లు ఖర్చు అవుతుందని కానీ మూడు నియోజకవర్గాలకు నియోజకవర్గాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. రెండో మార్గంగా భవిష్యత్తులో ప్రభుత్వం మూసిలో గోదావరి నీళ్లు పారిస్తానంటుంది కాబట్టి 50 కోట్లతో లిఫ్టు ఏర్పాటు చేస్తే మూసి నీరు కూడా రాచకొండకు తెచ్చుకోవచ్చు అన్నారు. మూడో మార్గంలో గోదావరి నీళ్లను ఇచ్చంపల్లి ద్వారా కృష్ణానది కి అనుసంధానం చేసే క్రమములోని గోదావరి నీటిని ఈ ప్రాంతానికి పూర్తిస్థాయిలో వాడుకోవచ్చునని ఇంజనీర్ ఇంద్రసేనారెడ్డి సదస్సుకు హాజరైన రైతులకు మ్యాపుల ద్వారా వివరించారు. ఈ సదస్సులో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంతల చంద్రారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు ఎండి జహంగీర్, ప్రధాన కార్యదర్శి మాటూరు బాలరాజు, సహాయ కార్యదర్శి గుంటోజు శ్రీనివాసచారి, రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఆవుల యాదయ్య, నాయకులు దోనూరు నర్సిరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, దొంతగోని పెద్దలు, మల్లేపల్లి లలిత, దోడ యాదిరెడ్డి, ఐతరాజు గాలయ్య, చింతకాయల నరసింహ పలు గ్రామాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. రాచకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.





## వార్డు సమస్యలు పరిష్కరించాలని వినతి




**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీలోని మహమ్మాయి కాలనీలో విధి లైట్ల ఏర్పాటు 5వ వార్డులో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డికి స్థానికులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బడుగు శ్రీకాంత్,గుండేటి వెంకటేశం, సుంచు చంద్రకాంత్, అమృతం సత్యనారాయణ, వల్లాల రమేష్, నోముల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎవెన్యూ ప్లాంటేషన్ కింద మొక్కలు నాటిన స్పెషల్ ఆఫీసర్



**మునగాల ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండలం జగన్నాధపురం గ్రామంలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్, మండల వ్యవసాయ అధికారి బుంగరాజు గ్రామ సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో శుభ్రత పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని, దీర్ఘకాలిక వ్యాధుల నివారణ కోసం ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామపంచాయతీ కార్యదర్శి , ఆశ వర్కర్లకు అంగన్వాడీ టీచర్లకు తెలియజేశారు. అనంతరం రెవెన్యూ ప్లాంటేషన్ కింద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అనిత ,ఆశ వర్కర్ గుడిపూడి భాగ్యలక్ష్మి ,అంగన్వాడీ టీచర్ వెంపటి కళావతి ,ఫీల్డ్ అసిస్టెంట్ కోడి నేలవేణి ,యుపిఎస్ హైస్కూల్ మాజీ చైర్మన్ కాగితాల సురేష్ ,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అవినీతి అధికారులు ఏసీబీకి పట్టుబడితే శాశ్వతంగా ఉద్యోగం తొలగించాలి

### -బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్

**మునగల ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి తీవ్రంగా ఉందని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అన్నారు. ప్రతి ప్రభుత్వ ఆఫీసులలో లంచం అనేది పెనుభూతంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి చేసిన అధికారులు ఏసీబీకి పట్టుబడితే వారి మీద నామమాత్రంగా చర్యలు తీసుకొని మళ్లీ ఉద్యోగంలోకి తీసుకుంటున్నారని దాని కారణంగా విపరీతమైన అవినీతి పెరిగిపోయిందని ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో చాలామంది అవినీతి అధికారులు



దొరికిపోయారని అన్నారు ఇప్పటికైనా ఏసీబీకి పట్టుబడితే శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలని అన్నారు ప్రభుత్వ ఆఫీసులలో డబ్బులు ఇచ్చుకోలేక సామాన్య ప్రజలు పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అవినీతికి కట్టవేయాలని అన్నారు

# ముస్లింల హక్కుల కొరకు యునైటెడ్ ముస్లిం రైట్స్ ఆర్గనైజేషన్ ఎల్లవేళలా పనిచేస్తుంది

### ముస్లింల హక్కుల కొరకు అనునిత్యం పోరాటం

### మైనార్టీ ప్రజలకు ఎటువంటి ఆపదల్లో కూడా తమ ఆఫీసును సంప్రదించవచ్చును

### ఏఐఎంఐఎం మాజీ అధ్యక్షులు అహ్మద్ ఖలీమ్






**నల్గొండ టౌన్ ఆగస్టు 22(ప్రజా జ్యోతి)**

నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రకాశం బజార్ మాస్ కాంప్లెక్స్ నందు యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ నూతన ఆఫీసును నల్లగొండ ఏఐఎంఐఎం మాజీ అధ్యక్షులు అహ్మద్ ఖలీమ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ (యు ఎం ఎం ఆర్ ఓ) నిరుపేద బలహీన పేద వర్గాల అధికార సమస్యలను తమ గలం ద్వారా వినిపించడానికి రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ తాజ్ ఉద్దీన్ 2023 సంవత్సరంలో స్థాపించడం జరిగిందని, ఈరోజు నల్గొండ జిల్లా కేంద్రంలో ఆఫీసును ప్రారంభించడం అభినందనీయమని వీరి సేవలను పట్టణ మైనార్టీ ప్రజలు వారి హక్కులను తెలుసుకొని సద్వినియోగపరుచుకోవాలని కోరారు.అనంతరం యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ తాజుద్దీన్ మాట్లాడుతూ.. నల్లగొండలో నిరుపేద మైనారిటీ వారికి 24 గంటలు తమ సేవలకు అందుబాటులో ఉంటుందని మైనార్టీ ప్రజలకు ఎటువంటి ఆపదల్లో కూడా తమ ఆఫీసును సంప్రదించాలని ముస్లింల హక్కుల కొరకు వారికి దక్కే విధంగా అనునిత్యం పోరాటం చేయడానికి కూడా వెనకకు తగ్గేది లేదని మీడియా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ జహీరుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు సాధఖ్ హుస్సేన్, జనరల్ సెక్రెటరీ లతీఫ్ పాషా, సెక్రటరీ మౌలానా పాషా, జాయింట్ సెక్రటరీ ఎండి ఖలీమ్ ఖాన్,సభ్యుల పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నిడమనూరు,ఆగస్టు 22(ప్రజాజ్యోతి):పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఆర్థిక భరోసా ఇస్తుందని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం చేతుల మీదుగా సోమవారిగూడెం గ్రామానికి చెందిన గుండెబోయిన పరుశురాములకు రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఆర్థిక భరోసా కల్పిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్, చెరక శ్రీను, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా/గుండాల ఆగస్టు 22(ప్రజా జ్యోతి)**

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలను పిలిపించి పోలీస్ స్టేషన్ ఆవరణలో స్థానిక ఎస్సై తేజం రెడ్డి మీటింగ్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా,ఆయన మాట్లాడుతూ.గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని డిజేలకు ఎలాంటి అనుమతి లేదని తొమ్మిది రోజులలో నిమజ్జనం చేసుకునే విధంగా ఏర్పాటు చేసుకోవాలని ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరిగిన క్రిమినల్ చర్యలు తీసుకోబడునని ఎక్కువ ఎత్తులో పెట్టుకోకుండా కరెంటు వైర్లకు తగలకుండా జాగ్రత్తగా చూసుకోవాలని సిబ్బంది నరేష్ సైదులు జహంగీర్ శ్రీనివాస్ శంకర్ వసంతరావు తదితరులు పాల్గొన్నారు

## వలిగొండలో మార్వాడి హటావో...నినాదం

**వలిగొండ ఆగస్టు 22,ప్రజా జ్యోతి**



మార్వాడీలకు వ్యతిరేకంగా వలిగొండ పట్టణ కేంద్రంలో పలు వర్తక దుకాణాలు బంద్ నిర్వహించారు. నాసిరకం వస్తువులు అమ్ముతూ స్థానిక ప్రజలను మోసం చేస్తున్నారంటూ స్వచ్ఛంద బంద్ చేశారు.ఈ బందులో కిరాణం,ఎలక్ట్రికల్, శానిటరీ,మొబైల్ ,పెయింటింగ్ షాప్ యజమానులు బంద్ లో పాల్గొన్నారు.తెలంగాణ బచావో.మార్వాడి హటావో అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వలిగొండ వర్తక సంఘం మండల అధ్యక్షుడు బేలిదే శ్రీనివాస్ మాట్లాడుతూ గుజరాత్,రాజస్తాన్ రాష్ట్రాలకు చెందిన మార్వాడీలు తెలంగాణకు వలస వచ్చి,ఇక్కడ నాసి రకం వస్తువులు విక్రయిస్తూ మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ప్రభత్వానికి జీఎస్టి ఎగవేస్తూ తక్కువ ధరలకే వస్తువులను విక్రయిస్తూ తమ వ్యాపారాలను దెబ్బతీస్తున్నారు అన్నారు. ఎన్నో ఏళ్లగా వ్యాపారంతో జీవనం సాగిస్తూ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న తమకు వలస వ్యాపారుల వలన తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన వ్యాపారాలు లేక పనులు లేక స్థానిక వ్యాపారులు అవస్థలు పడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జల అమరేందర్, పబ్బు స్వామి గౌడ్, వంగరి రమేష్,అప్పిశెట్టి సంతోష్ ,రచ్చ శ్రీనివాస్ ,బాలా చారి, కృష్ణమూర్తి,రచ్చ శ్రీనివాస్ ,ఎలగందుల లేనిన్,బుగ్గ ఉదయ్, బాదం పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం

**మఠంపల్లి ఆగస్టు 22 ప్రజా జ్యోతి**



మఠంపల్లి మండలంలోని మట్టపల్లి మహాక్షేత్రం లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానం నందు శ్రావణ శుక్రవారం సందర్భంగా ఉచితముగా సామూహిక వరలక్ష్మి వ్రతములు దేవస్థానము వారిచే అత్యంత వైభవముగా నిర్వహించబడినది.ఇట్టి వ్రతమునకు కావలసిన పూజా సామాగ్రి దేవస్థానం వారు మరియు దాతలు బుర్లె ప్రతాప్ దంపతులు హుజూర్నగర్, సిహెచ్.ఆనంద్ దంపతులు హుజూర్నగర్,వంగవీటి సాయిబాబా దంపతులు మేళ్లచెరువు వారల సహకారంతో ఉచితముగా అందజేశారు.ఇట్టి కార్యక్రమము నందు అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం వినియోగం జరిగినది.తదుపరి దేవస్థాన అన్నదాన సత్రం నందు ఉచితంగా 400 మంది భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**కార్పొరేట్ కు దీటుగా కోదాడ ప్రభుత్వ వైద్యశాలను తీర్చిదిద్దుతా**

**3 కోట్ల14 లక్షల రూపాయలతో సిటి స్కాన్ ప్రారంభం**

**కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**




**కోదాడ టౌన్,ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):**

కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ కు దీటుగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 3 కోట్ల 14 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో 26 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి విస్తరణలో భాగంగా జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలని సిబ్బందికి సూచించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెడ్ డాక్టర్ దశరథ, కమిషనర్ రమాదేవి ,వైద్యులు అభిరామ్, వైష్ణవి, నరసింహ, నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్, కందుల కోటేశ్వరరావు, కమదన చందర్ రావు, మధు, ఈదుల కృష్ణయ్య, బాగ్దాద్, భాజాన్ ముస్తఫా పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని

చౌటుప్పల్ ఆగస్టు 22 ( ప్రజా జ్యోతి ) : గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని ఎస్ఓటి అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి, చౌటుప్పల్ ఏసిపి పటోళ్ళ మధుసూదన్ రెడ్డి లు తెలిపారు. పట్టణంలోని బి ఆర్ కె ఫంక్షన్ హాల్ లో గణేష్ పేస్టివల్ ను పురస్కరించుకొని శు



క్రవారం గణేష్ ఉత్సవ నిర్వాహకులను పిలిచి పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సూచనలు చేశారు.గణేష్ ఉత్సవాల నిర్వాహకులు తప్పనిసరిగా ప్రభుత్వం నిబంధనలను పాటించాలన్నారు.

గణేష్ మండపాల వద్ద డి.జే లకు ఎలాంటి అనుమతులు లేవని, మండపం వద్ద విధ్యుత్ తీగలతో జాగ్రత్తలు పాటించాలని, వర్షం సందర్భంగా మండపంపైన పాల్తిన్ కవర్స్ వాడాలన్నారు. గణేష్ విగ్రహ ఏర్పాటు కోసం ప్రజల నుండి డబ్బులను బలవంతంగా వసూలు చేయరాదు, గణేష్ మండపాలను ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి, మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారికి సమాచారం ఇవ్వవలెను. గణేష్ మండపాల వద్ద సందర్శించే మహిళలపై, యువతులపై ఈవ్ టీజింగ్ జరుగకుండా చూడవలెను. గలవారు, వయసు పై బడిన వృద్దులు ఉంటారు. చదువుకునే విద్యార్ధులకు ఆటంకం కలుగ కుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సౌండ్ 12 డిసైబెల్స్ దాటి ఉండరాదు. రాత్రి 10 గంటలకు " లౌడ్ స్పీకర్లు" ఆఫ్ చేయాలి.

# అనంతారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులనుపరిశీలించిన ఎంపీడీవో దేవేందర్ రావు



**యాదాద్రి భువనగిరి జిల్లా/ గుండాల ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**

గుండాల మండలంలోని అనంతారం గ్రామంలో గుండాల ఎంపీడీవో పి దేవేందర్ రావు నిర్మాణం జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి గృహాలు నిర్మించుకుంటున్న కుటుంబ యజమానులతో మాట్లాడి ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని ప్రతి ఒక్క లబ్ధిదారుడు వెంటనే పనులు పూర్తిచేసి బిల్లులు తీసుకోవాలని అన్నారు ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని త్వరగా నిర్మాణం పనులు పూర్తి చేసినట్లయితే వెంటనే బిల్లు చెల్లిస్తామని అన్నారు పంచాయతీ కార్యదర్శి హౌసింగ్ ఏఈ సహకరించి వెంటనే ఇల్లు నిర్మాణం పనులు పూర్తి చేయించి బిల్లులు చెల్లించాలని అన్నారు.

# ఘనంగా బంధన్ బ్యాంక్ 10వ వార్షికోత్సవం




**మిర్యాలగూడ, ఆగస్టు 22,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలో బంధన్ బ్యాంక్ యూనిట్ లో 10వ వారికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బ్యాంక్ మేనేజర్ ఏపూరి అనిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా మేనేజర్ జుంజునూరి హరీష్ హాజరుఅయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంధన్ బ్యాంక్ ద్వారా కేంద్ర ప్రభుత్వం అందించే పీఎంజేడీ వై, పీఎంజే జీబివై,పి ఏం ఎస్ బి వై వంటి పథకాల ద్వారా అందించే సేవలు వివరించారు. భీమా యొక్క విశిష్టతను వివరించారు. సిబిల్ స్కోర్ గురించి తెలిపి, సిబిల్ లేకపోతే వచ్చే నష్టాలు తెలియజేశారు. అలాగే బంధన్ బ్యాంక్ అందించే ఎఫ్ డి,ఆర్ డి సేవలు, రుణాల గురించి తెలిపారు. తమ బ్యాంకును ఆదరిస్తున్న వినియోగదారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది ఉమ, వెంకటేష్, గోపి, సందీప్, మతీన్, శిరీష, రాజేష్ మరియు బ్యాంక్ కస్టమర్లు హాజరయ్యారు.

గురుకుల విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ రవికుమార్

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు



**నాగార్జునసాగర్ ఆగస్టు 22 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు 21వ తేదీన నల్గొండలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులు, శుక్రవారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థులను ప్రిన్సిపల్ రవికుమార్ అభినందించారు,ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మన గురుకులానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.అనంతరం విజయం సాధించిన విద్యార్థులను మెడల్స్ తో ఇస్తూ వారిని అభినందించారు.అథ్లెటిక్స్ లో విజయం సాధించిన విద్యార్థులు మహబూబ్ నగర్ జిల్లాలో ఆగస్టు 30,31 వ తేదీన నిర్వహించే రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని ఉన్నారు,ప్రతిభ కనబరిచిన విద్యార్థులు,నందకిషోర్ ఒక కిలోమీటర్ పరుగు పందెం లో స్వర్ణం సాధించగా,దినేష్ జావాలేన్ త్రో లో స్వర్ణం సాధించగా,గణేష్ లాంగ్ జంప్ అరవింద్ హరి పరుగు పందెంలో రజితం సాధించగా,రవితేజ కాంస్య పథకం సాధించారు.ఈ పిడిలు జ్యోతి,అరుణ తెలిపారు.

# గుండాల మండలంలో ఉపాధి హామీ పనుల జాతర



**యాదాద్రి భువనగిరి జిల్లా/గుండాల ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**

గుండాల మండలం అనంతారం,సీతారాంపురం గ్రామాలలో ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో దేవేందర్ రావు పాల్గొని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం బడ్జెట్లో రైతులకు పశువుల కొట్టాలు,ఇంకుడు గుంతలు సీతారాంపురం గ్రామానికి మంజూరు అయ్యాయని లబ్ధిదారులు వాటిని నిర్మాణం చేసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటికి తప్పకుండా ఇంకుడు గుంత పెట్టుకోవాలని అన్నారు. ఉత్తమ ఉపాధి హామీ వర్కర్ గా జోగు ఐలయ్య, గ్రామపంచాయతీ ఉత్తమ వర్కర్ గా పాచిల్ల నరసింహ లకు ఎంపీడీవో ఘనంగా సన్మానం చేశారు. లబ్ధిదారులు బొడిగే యాదగిరి ఇంటి వద్ద ఇంకుడు గుంతకు ముగ్గు పోసి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ దయాకర్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ యాకూబ్ పాషా బేగం, కారోబార్ గంజి వెంకటేశం, అంగన్వాడి టీచర్ జీవాని, ఆశా వర్కర్లు కవిత, లావణ్య, గ్రామపంచాయతీ సిబ్బంది నాగరాజు, పాల్గొన్నారు.

# హీరో చిరంజీవి 70 వ జన్మదిన వేడుకలు



**సంస్థాన్ నారాయణపురం,**

ఆగస్టు 22, (ప్రజాజ్యోతి) : సినీ హీరో మెగాస్టార్ చిరంజీవి 70 వ జన్మదిన వేడుకలను శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అభిమాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక చౌరస్తాలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. చిరంజీవి బ్లడ్ బ్యాంకు ను స్థాపించి ఎంతోమంది అభాగ్యులకు సేవ చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు పాలకూర్ల యాదయ్య గౌడ్ (సూర్య), దూసరి నారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ కొండేటి నరసింహ, పల్లె ఆనంద్, రాసాల ఆంజనేయులు, ఓరుగంటి లింగస్వామి, వీరమల్ల వెంకటేష్, బద్దం లింగస్వామి, షకీలమెట్ల ప్రభాకర్, సింగం కృష్ణ, చిలువేరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దోమలు వృద్ధి చెందకుండా బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ పిచికారి

హుజూర్ నగర్, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హుజూర్ నగర్ పట్టణంలో డెంగ్యూ ఫీవర్ ప్రబలకుండా మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం 1 వ వార్డు దద్దనాల చెరువు, 8వ వార్డు, 9వ వార్డు గోవిందపురం నందు శు



క్రవారం పురపాలక సంఘం,హెల్త్ డిపార్ట్ మెంట్ వారి సహకారంతో దోమల ప్రబలకుండా టెమోపాస్, బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ పిచికారీ చేసి 8వ వార్డు, 9వ వార్డులలో ఫీవర్ సర్వే నిర్వహించి ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో పురపాలక సంఘ శానిటరీ ఇన్స్ పెక్టర్ ఎం. అశోక్, హెల్త్ డిపార్ట్మెంట్ ఇందిరాల రామకృష్ణ, ఆశ కార్యకర్తలు, పురపాలక సంఘ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన కమిటీని అభినందించిన ఎమ్మెల్యే



మిర్యాలగూడ, ఆగస్టు 22,(ప్రజాజ్యోతి)

:మిర్యాలగూడ లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఇటీవల నూతనంగా ఎన్నికైన ది రియల్ ఎస్టేట్ ప్రమోటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మిర్యాలగూడ కమిటీ సభ్యులను ఎమ్మెల్యబత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఆకుమర్తి వెంకన్న మాట్లాడుతూ తమ అసోసియేషన్ కు ఎమ్మెల్యే సహాకారాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. బిల్డింగ్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరడంతో ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు సాజిద్ బుర సైదులు ఉపాధ్యక్షులు కాసుల సత్యం, షరీఫ్,పద్మా రెడ్డి, నాగరాజు, చుట్ట గోవింద్, కోశాధికారి కోమల హరి, కార్యదర్శులు మన్సూర్, కృష్ణ, వెంకటేశ్వర్లు, ఇస్మాయిల్,గౌస్ , అన్వర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ షంబయ,మొయిజ్, పుట్టపాక శీను,చల్ల నరసింహ ,హబీబ్,ఖాదర్, బాబా,రెహమాన్,హుసైన్,పి.రాము పాల్గొన్నారు.

# రైలు కింద పడి మహిళా మృతి

## 50 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని మహిళ

## ఆమె కుడి చేతి మీద పుష్ప అని ఒక టాటూ ఉంది

నల్గొండ ఆగస్టు 22(ప్రజా జ్యోతి)

రేపల్లె రైలు కింద పడి గుర్తుతెలియని మహిళా మృతి చెందింది. ఈ ఘటన శుక్రవారం సాయంత్రం 4.20 గంటల సమయంలో నల్లగొండ రైల్వే స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రైల్వే ఎస్సై బోడిగ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం సుమారు 45 నుండి 50 ఏళ్ల వయసున్న మహిళ నల్లగొండ రైల్వే స్టేషన్ పరిధిలో ప్యాసింజర్ రైలు కింద పడి మృతిచెందింది. మృతురాలు బ్లాక్ కలర్ జాకెట్, ఆకుపచ్చ రంగు డిజైన్ చీర ఉందని, 5.1 అంగుళాల ఎత్తు ఉంటుందని రైల్వే ఎస్సై బి.రామకృష్ణ తెలిపారు. ఈ కేసు పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.



# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలి

## సైబర్ నేరాల పట్ల యన్.జి కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు

## పీఎం కిసాన్ యోజన, ఏపీకే ఫైల్స్ లను ఓపెన్ చేయవద్దు

## ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడిగితే చెప్పవద్దు

## సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 కి సమాచారం ఇవ్వాలి

## అడిషనల్ ఎస్పి రమేష్






నల్గొండ ఆగస్టు 22(ప్రజా జ్యోతి)

సైబర్ నేరగాళ్లు బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని అడిషనల్ ఎస్పి రమేష్ అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు ఆడిషనల్ ఎస్పీ రమేష్, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో యన్.జి కళాశాల విద్యార్థుల కు, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. చదువుకున్న విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉంటే తన చుట్టూ పరిసరాల్లో ఉన్న ప్రజలకు,వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తద్వారా సైబర్ మోసాలు నిరోధించవచ్చునని, సైబర్ నేరగాళ్లు ప్రజలనూ మోసం చేస్తున్న విధానాన్ని కళాశాల యువతకు తెలియజేశారు. ప్రస్తుత కాలం లో జరుగుతున్న నేరాలు అయిన పీఎం కిసాన్ యోజన అంటూ ఏ పి కె ఫైల్స్ వాట్సాప్ లో ఫార్వర్డ్ చేస్తున్నారు,ఈ ఏ పి కె ఫైల్స్ ఓపెన్ చేస్తే ఫోన్ హ్యాక్ కు గురి అయి డబ్బులు పోయే అవకాశం ఉంటుంది, అలాగే జంప్డ్ డిపాజిట్ స్కీం, డిజిటల్ అరెస్టు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, సైబర్ బుల్లింగ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.అలాగే బ్యాంక్ అదికారులు ఎవరు కూడా ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడగరు అనే విషయాలను గుర్తించాలని ,బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని ఇట్టి విషయాలు యువత కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించుకోవాలి అని అన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అంటూ ఏదైనా ప్రభుత్వ శాఖ వారు అని ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడిగితే చెప్పవద్దు ఆని అలాంటి వారు ఓటీపి అడుగరనే విషయన్ని గ్రహించాలని అన్నారు. ప్రజలు ,గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి ఎస్.ఎమ్.ఎస్ ఈ మెయిల్స్ ద్వారా గాని, వాట్సాప్ ట్విట్టర్ ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ ను క్లిక్ చేసి మోసపోవద్దని, అలా వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దు, చిన్న చిన్న తప్పిదాలతో తాము కష్ట పడి సంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం ఇవ్వాలని సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు అని అన్నారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమ%శీ%లో సైబర్ క్రైమ్ ఎస్సై విష్ణు ,కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రజలను భాగస్వామ్యం చేయాలి: నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి



నిడమానూరు,ఆగస్టు22(ప్రజాజ్యోతి)

ఃగ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అంకిత భావంతో ప్రజలను భాగస్వామ్యం చేయాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు.శుక్రవారం పల్లెల్లో పనుల జాతర సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ,గ్రామీణాభివృద్ధి శాఖ లో ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గుర్రంపోడు,పెద్దవూర ,
తిరుమలగిరి, (సాగర్), నిడమనూరు మండలంలోని బొక్కమంతులపాడు,మాడ్గులపల్లి మండలం ధర్మాపురం గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు,పంచాయతీ భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపనలు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని గుర్రంపోడు మండలం కోప్పోలు గ్రామంలో రూ.12లక్షల ఎన్ఆర్ జిఎస్ నిధులతో అంగన్వాడీ భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన.అదేవిధంగా పెద్దవూర మండలంలోని పెద్దగూడెం రూ. 20లక్షల నిధులతో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.అదేవిధంగా తిరుమలగిరి (సాగర్) మండలంలోని నెల్లికల్ గ్రామానికి చెందిన రూ.12లక్షలతో అంగన్వాడీ కేంద్ర భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అదేవిధంగా అనంతరం నిడమనూరు మండలంలోని బొక్కమంతులపాడులో రూ.12లక్షలతో నూతన అంగన్వాడి కేంద్రం భవన నిర్మాణం,రూ.20లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు .అదేవిధంగా మాడుగులపల్లి ధర్మపురం గ్రామంలో రూ.20లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.అనంతరం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేద కూలి కుటుంబాల జీవనోపాధులను మెరుగుపరచడానికి ఒక ఆర్థిక సంవత్సరములో 100 రోజుల కనీస పని కల్పించాలని నిర్ణయించారు.కాగా నల్గొండ జిల్లాలో 2025 %-%26వ ఆర్థిక సంవత్సరానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. పనుల జాతర -2025 లో భాగంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అంకితభావంతో ప్రజలను భాగస్వామ్యం చేయాలని ఆధికారులకు సూచించారు.అధేవిధంగా ప్రజలకు ఉపాధి కల్పనతో పాటు, గ్రామీణ అభివృద్ధికి ఈ పనుల జాతర కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం,హాలియ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర యువ నాయకులు వల్లభ్ రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, రాష్ట్ర యూత్ నాయకులు యడవెల్లి వల్లభ్ రెడ్డి, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి, నిడమానూరు మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణీ,పంచాయతీ రాజ్ డీఈ రామాంజనేయులు ,ఎంపిడిఓ వెంకటేశం, తహశీల్దార్ కృష్ణయ్య, పిఆర్ ఏఈ సాయిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నం సత్యనారాయణ, చిన్న వీరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముంగిశివ మారయ్య , కొండా శ్రీనివాస్ రెడ్డి , విజయ్ , మట్టా రెడ్డి ,ముల్క తదితరులు పాల్గొన్నారు